
# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు





చేగుంట : బీఆర్ఎస్‌లో చేరిన నేతలకు గులాబీ కండువా కప్పుతున్న నేతలు

తూప్రాన్, నవంబర్ 15 : తూప్రాన్ మండలంలోని ఘనపూర్ ఎస్సీ కాలనీకి చెందిన 30 మంది యువకులు బుధవారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. యూత్ నాయకులు మహేశ్, వీరేశ్ తదితరులు ఉన్నారు. ఇమాంపూర్ గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ ముత్యాలు, ముదిరాజ్ సంఘం నాయకులు బుధ వా రం సొంతగూటికి, బీఆర్ఎస్‌లో చేరారు.

## చేగుంటలో..

చేగుంట, నవంబర్15 : చేగుంట మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బీజేపీ నాయకులు భారీగా బీఆర్ఎస్‌లో చేరారు. బుధవారం మండల కేంద్రమైన చేగుంటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యాగారి రాజిరెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, ఎంపీటీసీ హోలియానాయక్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, సర్పంచ్‌లు మోహన్, స్వాతిశ్రీనివాస్ ఆధ్వర్యంలో నడిమితాండ గ్రామ పంచాయతీ బీజేపీ అధ్యక్షుడు రమేశ్, కాంగ్రెస్ యువత అధ్యక్షుడు భాస్కర్, నాయకులు మోహన్, మహేందర్, జగన్, రాజు,కిష్టయ్య, గోరియా, మహేశ్, రెడ్డి, రవి, శంకర్, సురేశ్, రాజుతో పాటు కాంగ్రెస్,బీజేపీ నుంచి 30 మంది బీఆర్ఎస్‌లో చేరారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ తానీషా, సర్పంచ్ దొరగొల్ల రాములు పాల్గొన్నారు.



తూప్రాన్ : ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువత

## కొత్త ప్రభాకర్‌రెడ్డి కోలుకోవాలని పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ ధర్మకర్త కిషన్‌రావుదేశ్‌ముఖ్

చేగుంట, నవంబర్ 15 : దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని చేగుంట మండల ఇబ్రహీంపూర్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం ఆలయ ధర్మకర్త కిషన్‌రావు దేశ్‌ముఖ్ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో కలిసి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకొని 17న శుక్రవారం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీంపూర్ సర్పంచ్ దొరగొల్ల రాములు, వార్డు సభ్యులు కనకరాజు, మల్లేశం, వడ్ల రాజు, ఆలయ పురోహితులు, మాసాయిపేట సర్పంచ్ తదితరులు ఉన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్, హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

చేగుంట, నవంబర్ 15 : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. మండలకేంద్రమైన చేగుంటలోని మండలపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన మండల సర్వసమావేశాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని సమస్యలను పలువురు ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకు వచ్చారు. బీ కొండపూర్ ఎంపీటీసీ నవీన్ మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్‌వాడీలో ఆయాలు లేక చిన్నారులు, బాలింతలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ దవాఖానలో కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్‌తో పాటు, బీపీ, షుగర్ మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి అభివృద్ధి తీర్మానాలు చేయలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌తో పాటు ఎంపీడీవో ఆనంద్ మేరి, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, విజయ్, ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, ఎంఈవో బుచ్చనాయక్, డాక్టర్ అనిల్‌కుమార్, రవికుమార్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



మనోహరాబాద్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి

## కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలి

**జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్**

మనోహరాబాద్, నవంబర్ 15 : అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన సీఎం కేసీఆర్‌ను లక్ష మెజార్టీతో గెలిపించుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి పన్యాల భూపతిరెడ్డి, సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కూల మహిపాల్‌రెడ్డి అన్నారు. మనోహరాబాద్, దండుపల్లి, రామాయిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామాయిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

## భారీ మెజార్టే లక్ష్యం

**ఎంపీపీ మాసుల శ్రీనివాస్**

చేగుంట, నవంబర్15 : అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని పలు గ్రామాల్లో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌తో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, స్థానికులు మండల ప్రజాప్రతినిధులు బుధవారం ము మ్మరంగా ప్రచారం నిర్వహించారు. చేగుంట మండల పరిధిలోని రెడ్డిపల్లి,చిన్నశివుపూర్, బీ కొండపూర్, చేగుంట ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, స్థానిక సర్పంచ్‌లు బింగి గణేశ్, ఇబ్రహీంపూర్ సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ తనీషా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, స్థానిక నాయకులు పలువురు నాయకులు ఉన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.



ప్రచారంలో గ్రామస్తులతో నేతలు

## కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

గజ్వేల్, నవంబర్ 15 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, రాబోయే రోజు ల్లో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్‌లో ఆర్అండ్ఆర్ కాలనీలోని పల్లెపహాడ్‌కు చెందిన యు వగర్జన యూత్ సభ్యులు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత లభిస్తుందని, ముంపు గ్రామాల యువత కోసం వర్గల్ వద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు.



20వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, నేతలు

## పదేండ్లలో వందేండ్ల అభివృద్ధి

**ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

గజ్వేల్ అర్బన్, నవంబర్ 15 : పదేండ్లలో వందేండ్ల అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి ప్రజలను కోరారు. బుధవారం గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని 6,7 వార్డులు, సంగుపల్లితోపాటు గజ్వేల్‌లోని 20, 14వ వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, కౌన్సిలర్లు రజిత, గోపాల్‌రెడ్డి, బాలేశ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 60 ఏండ్లు తాగునీటి కోసం తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథతో గోదావరి జలాలను సీఎం కేసీఆర్ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మించిన తర్వాత భూగర్భ జలాలు పెరిగాయని, కాల్వల ద్వారా చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌లు నింపి ఎండాకాలంలోనూ బంగారు పంటలు పండేలా చేశారన్నారు. సీఎం కేఈసార్ దేశానికే ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దారని తెలిపారు. ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా వార్డుల అధ్యక్షులు జోడు ప్రకాశ్, రాచకొండ శ్రీనివాస్, శేఖర్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేశ్, ఫరీద్, రవికుమార్‌గౌడ్, సంపత్‌గుప్తా, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.